# వాసన - వికృతి

మలయాళం :
వెంగయిల్ కుంజరాము నాయనార్

అనువాదం :
ఘట్టమరాజు



మలయాళీ కథ -1891

రాజదండన అనుభవించే వాళ్లల్లో నాలాంటి దురదృష్టవంతుడు మరొకడు ఉండడు. అంటే నాకంటే ఎక్కువ కష్టం అనుభవించినవాళ్లు ఎవరూ లేరని కానీ, ఉండరని కానీ అంటున్నానని అనుకోకండి. కాని తన తెలివి తక్కువతనం వల్లే శిక్షకు గురైన నాలాంటి మూర్ఖులు చాలా తక్కువగా ఉంటారన్నదే నా అభిప్రాయం. నా బాధంతా ఇదే. తలరాత వల్ల కలిగే కష్టాలను అనుభవించడం అవమానం కాదు. పాదరసం లాంటి పోలీసు అధికారుల చేతుల్లో చిక్కినా పెద్ద బాధేమీ ఉండదు. కాని తాను తవ్వుకున్న గోతిలో తానే పడటం అనేది ఉంది చూశారూ... దుర్భరం. పసి పిల్లలకు కూడా నేను వొట్టి దద్దమ్మనని తెలిసి పోతే, అంతకంటే అవమానం ఇంకోటి ఉంటుందా?

కొచ్చిన్ సంస్థానంలో ఓ అడవికి సమీపంలో మా ఇల్లు ఉంది. ఓ వంశంలోని ఓ శాఖవారు నల్లగానూ, మరో శాఖవారు తెల్లగానూ ఉండటం బహుశా మీకు తెలిసే ఉంటుంది. మా ఇంటి విషయంలో కూడా ఇదే జరిగింది. ఐతే ఒంటి రంగు విషయంలో కాదు సుమండీ. వంశ గౌరవ విషయంలో ఎప్పుడూ ఓ శాఖవారు మంచిగానూ, మరో శాఖవారు చెడ్డగానూ ఉంటూ వచ్చారు. ఇది తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఇదిగో, అలాంటి ఓ చెడ్డ శాఖలోనే



కేసరి, వజ్రబాహు, వజ్రసూచి, దేశాభిమాని కలం పేర్లతో వ్యంగ్యరచనలు, కథలు రాసిన వెంగయిల్ కుంజురామ నాయనార్ (1861-1914)1891లో విద్యావినోదినీ పత్రికలో ప్రచురించిన 'వాసన - వికృతి'ని మొట్టమొదటి మలయాళీ కథగా విమర్శకులు పరిగణిస్తున్నారు. మలయాళ కథానిక రూపు దిద్దుకొంటున్న తొలిరోజుల్లో దొంగతనం, మోసం, దగా, హత్యలు, పోలీసుల విచారణ వగైరా వస్తువులుగా కథలు వెలువడ్డాయి. కుంజురామ నాయనార్ కూడా ఈ మూసలోనే 'మీనన్ హత్య చేసిందెవరు?', 'పాతాళరాజు', 'పరమార్థం', 'దురదృష్టం' మొదలైన కథలను రాశారు. నాయనార్ శైలి బాగా పదునుగా ఉండేది. సంఘంలోని అన్యాయాన్నీ, అక్రమాన్నీ బట్టబయలు చేసేందుకు ఆయన వ్యాసాన్నీ, కథనూ సాధనంగా వాడుకొన్నారు. నాయనార్ లంచగొండితనం గురించి రాసిన ఓ వ్యాసం కారణంగా కొంతమంది ప్రభుత్వోద్యోగుల ఉద్యోగాలు ఊడగొట్టుకున్నారంటే ఆయన కలం వాడి, వేడి ఎంత గొప్పదో తెలుస్తుంది.

నేను పుట్టాను.

ఇక్కంట కురుప్, రామన్ నాయర్ - ఈ ఇద్దరు మహానుభావుల గురించి మీలో కొందరైనా వినే ఉంటారు. వీళ్లలో మొదటి పెద్దమనిషి నాకు తండ్రివైపు నాలుగు తరాల ముందటివాడు. ఆయన నాకు నాలుగు తరాల ముందు మామకూడా! ఆయన జ్ఞాపకార్థమే నా కాయన పేరు పెట్టారు. అందువల్ల నాకు అటు తండ్రివైపు, ఇటు తల్లివైపు - రెండు వైపులా దొంగ అయ్యే అదృష్టం, వాసనా కలిగాయి. మా వంశ గౌరవ ప్రతిష్ఠలు ఎలాంటివో మీకు చెప్పాలంటే, మా పూర్వీకుల కథ కొంతైనా మీకు వినిపించాల్సిందే.

నాకు నాలుగో తరం వాడైన ఇక్కంటి కురుప్ తాతగారు ఇట్టి నారాయణన్ నంపూతిరి. ఇట్టి నారాయణన్ గారి కథ తెలియని మూర్ఖులు ఎవరైనా ఉంటే నేను వాళ్లకోసం ఈ కథ రాయడం లేదు. కొందరు నన్ను చిన్నప్పుడే మా కులస్థుల నుంచి వేరు చేయాలని చూశారు. వాళ్లు గట్టి ప్రయత్నమే చేశారు కాని, నెగ్గలేక పొయ్యారు. నేను చదువులో కూడా వెనక పడలేదు. అలాంటప్పుడు దొంగ ఎలా అయ్యానంటే అది వంశపారంపర్యంగా వస్తున్న వాసనా బలమే అనాలి. చదువు సంధ్యల్లో నా తోడి విద్యార్థులు నాకంటే బాగా వెనకబడి ఉండే వారు. కావాలంటే మా గురువుగారినే అడగండి. పదేళ్లు ముప్పై సర్గల కావ్యం అభ్యసించి, కేవలం 'గణాష్టక వ్యుత్పత్తి'కే పరిమితమైన ప్రకాండ పండితులు మలయాళంలో ఎంతోమంది ఉన్నారు. నేను ఆరేడు సర్గల దాకానే చదివాను. అందులో పాండిత్యం గడించానని చెప్పే సాహసానికి నేను వొడిగట్టను. కాని వ్యాఖ్యానం ఉంటే ఎవరి సాయం లేకుండానే కావ్యాన్ని అర్థం చేసుకోగల సామర్థ్యం ఉందని మాత్రం గట్టిగా చెప్పగలను. ఈ మాత్రం శక్తి సంపాదించుకునే నాటికి, వారసత్వంగా ప్రాప్తించిన వాసనవల్ల నాకు చదువులో ఆసక్తి సన్నగిల్లింది.

మా ఇల్లు అడవికి దగ్గరగా ఉన్నందువల్ల అప్పుడప్పుడు అడవిలోకి పోయి, జంతువులను వేటాడే అవకాశం కలిగేది. అందువల్లే నేను చిన్నప్పటినుంచే భయమంటే తెలియకుండా పెరిగాను. చదువుకునే రోజుల్లోనే బాగా దెబ్బలు తినేవాణ్ణి. కాని ఇరవై ఏళ్లు దాటగానే నా స్వభావం పూర్తిగా మారిపొయ్యింది. చిల్లర దొంగతనాలు మాని పెద్ద దొంగతనాలు చేయడం మొదలెట్టాను. ఏదైనా విలువైన వస్తువు కనపడితే చాలు, దాని మీద నా మనసు వాలేది. ఎక్కడకు వెళ్లినా సరే, నాకు జయం లభించేది. నేను పట్టిందల్లా బంగార మయ్యేది. ఇలా నేను చాలా డబ్బు గడించాను. ఈ పనిలో నేను నా నాలుగోతరం తండ్రిని అనుకరించలేదు. దొంగతనం రెండు రకాలు. భారీ ఎత్తున చేసేది ఓ రకమైతే, చిన్నసైజు దొంగతనం ఇంకోరకం. ఈ రెంటికీ చాలా వ్యత్యాస ముంది. నాకు నాలుగోతరం పూర్వీకుడు పాతకాలం వాడు. ఒంటరిగా దొంగతనం చేయడమంటే అతనికి పట్టేది కాదు. నేను కొత్తతరం వాణ్ణి. పైగా మా తాతగారైన ఇట్టి నారాయణన్ నా పక్షం వహించారు. ఆయనకు ఎంతో ముందు చూపు ఉండేది. అందువల్లనేమో గ్రామస్థులు ఆయన్ను అసాధారణ వ్యక్తిగా కొనియాడేవారు.

నేను ఇంటినుంచి పారిపొయ్యాను. బాగా డబ్బు సంపాదించి, ఐదేళ్ల తర్వాత తిరిగొచ్చాను. అప్పుడే కొచ్చిన్ సంస్థానంలో కొత్త పోలీసు వ్యవస్థ ఏర్పడింది. ఆ రోజుల్లోనే నేను తిరుచూరుకు సమీపంలోని ఓ ఊళ్లో దొంగతనం చేశాను. గన్నర్ దొరగారి పోలీసులు నా మీద ఓ కన్నువేసి ఉంచారు. ఓ బ్రాహ్మణుని ఇంట్లో దొంగిలించాను. ఇంటి యజమాని కొడుకే నాకు అండగా నిలిచాడు. వాడు జూదంలో చిత్తుగా ఓడిపోయి అప్పులపాలు అయ్యాడు. అప్పులు తీర్చడానికి మరోదారి లేక నా సాయం కోరాడు. వాళ్ల నాన్న నిద్ర మధ్యలో లేవకుండా ఉండాలని రాత్రి పాలలో కొద్దిగా నల్లమందు కలపమని వాడికి చెప్పాను. ఓ నల్లమందు సీసా వాడి చేతి కిచ్చి, అందులో నాలుగోవంతు మాత్రమే కలపాలని వాడికి గట్టిగా చెప్పాను. రాత్రి చేతి కందినంత, మోయగలిగినంత సామాను మూటగట్టాను. యజమాని తలగడ వైపు భద్రంగా దాచి ఉంచిన సొమ్ముల పెట్టె తీసుకోవాలని ఆ వైపు వెళ్లాను. ముసలివాడు ఎక్కడ లేస్తాడో అన్న భయం ఓ వైపు పీకుతూనే ఉంది. కాని అలా జరగలేదు. ఎప్పటికీ లేవలేనంత గాఢనిద్రలో మునిగిపొయ్యా డా పుణ్యాత్ముడు.

పని సజావుగా సాగాలని అతని కొడుకు నే నిచ్చిన నల్లమందునంతా పాలలో కలిపి వేశాడు. దొంగిలించిన వస్తువుల్లో ఆభరణాల పెట్టెను నా ప్రేయసి కల్యాణికి కానుకగా ఇచ్చాను. మేమిద్దరం ఒకరినొకరు గాఢంగా ప్రేమించుకున్నాం. పెట్టెలోంచి ఓ అందమైన ఉంగరం తీసి, ఆమె నా వేలికి తొడిగింది. అది కాస్త ఒదులుగా ఉన్నా, నేను దాన్ని తియ్యకుండా ఉంచేసుకున్నా.

బ్రాహ్మణుని ఇంట్లో దొంగతనం జరిగాక పోలీసులకు నామీద కొంత అనుమానం కలిగింది. అదే సమయంలోనే కోటుంగత్యూరు గుడిలో దేవుని శిరోభూషణం కూడా దొంగిలింపబడింది. ఈలోగా మరో రెండు మూడు దొంగతనాలు జరిగాయి. పోలీసులు నాకోసం తెగ గాలిస్తున్నారు. ఇక అక్కడ ఉండటం క్షేమం కాదని నేరుగా మద్రాసుకు చెక్కేశాను. హస్తలాఘవం ప్రదర్శించాలన్న ఉద్దేశ్యంతో నేను అక్కడికి వెళ్లలేదు. ఓ విధంగా చెప్పాలంటే అక్కడికి వెళ్లడమంటే నా కొట్టు కట్టేసినట్లే.' కొద్ది రోజులు హాయిగా కాలక్షేపం చేద్దామన్న కోరిక కలిగింది. ఓ నెలరోజుల పాటు మద్రాసులో చూడాల్సిన ప్రదేశాలన్నీ చూశాను. ఓ రోజు గుజిలీ మార్కెట్టులో తిరుగుతూ ఉండగా ఓ అందమైన సానిపిల్ల ఓ దుకాణంలో బేరమాడుతూండటం చూశాను. కొట్లో బాగా రద్దీ ఉండింది. గారపళ్లవా డొకడు నోరు తెరిచి ఆమె వైపే ఆబగా చూస్తున్నాడు. వాడి నవాబు పోజు చూసి వా ణ్ణో ఆట పట్టిద్దా మనిపించింది. అనవసరమైన పనుల్లో తల దూర్చటం తప్పన్న సత్యాన్ని ఆ క్షణం మర్చి పొయ్యాను. నేను గుంపులో కలిసిపొయ్యాను. ఆ వెధవ జేబులోకి నా ఎడమ చెయ్యి జొనిపాను. ఇలాంటి వ్యవహారంలో నెగ్గాలంటే సవ్యసాచిలా రెండు చేతులకూ పని చెప్పాలి. వాడి జేబులోంచి ఓ డైరీ

# చరిత్ర గతిని మార్చిన కాశ్మీర్ మహారాజా 'కడుపునొప్పి'

భారత దేశానికి స్వాతంత్ర్యం లభించనున్న సమయంలో దాదాపు 600 స్వదేశీ సంస్థానాలకు భారత, పాకిస్తాన్ దేశాలలో ఏదో ఒక దానిలో విలీనం కావడానికి లేదా స్వతంత్రంగా ఉండడానికి స్వేచ్ఛ లభించింది. ఐతే సర్దార్ పటేల్ కృషి వలన దాదాపు అన్ని సంస్థానాలు భారతదేశంలో కాని, పాకిస్తాన్‌లో కాని విలీనం కావడానికి అంగీకరించాయి. నైజాం, జునాఘడ్, కాశ్మీర్ వంటి స్వదేశీ సంస్థానాలు స్వతంత్రంగా ఉంటామని కొంతకాలం మొరాయించాయి.

భారతదేశం, పాకిస్తాన్‌లలో దేనిలో ఒకదాంట్లో విలీనం కావలసిందిగా మౌంటుబాటెన్ కాశ్మీర్ మహారాజు హరిసింగును ఒప్పించడానికి శ్రీనగర్ వెళ్లారు. కాశ్మీర్‌లో ముస్లింల జనాభా అత్యధికం కనుక అది పాకిస్తాన్‌లో విలీనం కావడం సముచితంగా ఉంటుందని మౌంటుబాటెన్ సూచించారు. అందుకు కాంగ్రెస్ నాయకులు అడ్డుపెట్టరని, పాకిస్తాన్ సృష్టికర్త మహమద్ ఆలీ జిన్నా కూడా కాశ్మీరు మహారాజా గౌరవానికి భంగం కలగని విధంగా పాకిస్తాన్‌లో విలీనం కావడానికి అంగీకరిస్తారని ఆయన చెప్పారు. చపల చిత్తుడూ, నిరంకుశుడైన హరిసింగ్ పాకిస్తాన్‌లో కాశ్మీరును విలీనం చేయుడానికి అంగీకరించలేదు. ఐతే భారత దేశంలో విలీనం చేయవలసిందిగా వైస్రాయి రాశారు. భారత దేశంలో విలీనం అయితే సరిహద్దు రక్షణకు సైన్యాన్ని పంపుతామని కూడా వైస్రాయి హామీ యిచ్చారు. అందుకు కూడా కాశ్మీర్ మహారాజు నిరాకరిస్తూ తమ దేశం ఈ రెండు దేశాల్లోనూ విలీనం కాకుండా సర్వస్వతంత్రంగా ఉంటుందని ఆయన అన్నారు.

కాశ్మీర్ భౌగోళిక పరిస్థితులు అందుకు అంగీకరించవని, పరస్పరం కత్తులు దూసుకునే భారత్ - పాకిస్తాన్‌ల మధ్య స్వతంత్ర కాశ్మీరు ఇరుక్కుని యుద్ధభూమిగా మారుతుందని, మనుగడ సాధ్యం కాదని మౌంట్‌బాటెన్ చెప్పారు. మీ సింహాసనినికే కాదు; ప్రాణానికీ ముప్పు అని హెచ్చరించారు.

చివరకు హరిసింగ్ మెత్తబడినట్లే కన్పించాడు. ఆ మర్నాడు మౌంటుబాటెన్ ఢిల్లీకి తిరిగి వెళ్లి పోవలసి ఉంది. అది జరగడానికి ముందు - హరిసింగ్ తన అధికారులతో వైస్రాయిని కలుసుకుని విలీనం గురించి అధికార ప్రకటన చేయవలసి ఉంది. వైస్రాయి మర్నాడు కాశ్మీరు మహారాజు రాకకోసం ఎదురు చూస్తూ ఉండగా మహారాజు కడుపు నొప్పితో అస్వస్థులయ్యారని, వైస్రాయిని కలుసుకోజాలరని హరిసింగ్ పంపిన అధికారి తెలియజేశారు. మౌంటుబాటెన్ వెళ్లిపోయారు.

భారత విభజన జరిగి దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కాశ్మీర్ మహారాజు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. కాని 1947 అక్టోబర్‌లో పాకిస్తాన్ ప్రోత్సాహంతో పఠాను మూకలు కాశ్మీరుపై దండయాత్ర చేసినప్పుడు, ఇక వేరే మార్గం లేక భారతదేశంలో తన రాజ్యాన్ని విలీనం చేశారు. భారతదేశంలో విలీనమవుతేకాని కాశ్మీరు రక్షణకు భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపించడానికి వీలుపడదు కనుక కాశ్మీర్ మహారాజు అయిష్టంగానే భారతదేశంలో తన రాజ్యాన్ని విలీనం చేశారు.

ఆనాడు హరిసింగ్‌కు కడుపునొప్పి రాకుండా ఉంటే చరిత్ర గతి మరొక విధంగా ఉండేది. భారత - పాకిస్తాన్‌ల మధ్య స్పర్థలకు, వైరాలకు, యుద్ధాలకు కాశ్మీరు కేంద్ర బిందువయి ఉండేది కాదు. బహుశా: ఈ రెండు దేశాలు సామరస్యంతో జీవించి ఉండేవేమో!

కంచి వాసుదేవరావు

('ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్' ఆధారంగా)

---

అందుకొని నేను అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాను. రాత్రి భోజనం చేసి నిద్రపొయ్యాను. కలలో కల్యాణిని చూసి దిగ్గున లేచి కూర్చున్నాను. కల్యాణి గురించి ఆలోచిస్తూండగా చటుక్కున ఉంగరం గుర్తొచ్చింది. తీరా చూస్తే వేలికి ఉంగరం కనపడలేదు. నాకెంతో బాధ వేసింది. ఉంగరం ఎక్కడ జారిపడి ఉంటుందా అని తల బద్దలు కొట్టుకున్నాను. కాని అంతుపట్టలేదు. మరుసటి రోజు తెల్లవారగనే లేచి ముందురోజు తిరిగిన చోట్లెల్లా గాలించాను. చాలామందిని విచారించాను. ఎవరికైనా దొరికి ఉంటే తీసి ఉంచి ఉంటారేమో అన్న ఆశ! పోలీసు స్టేషనుకు వెళ్లి రిపోర్టిచ్చాను. బహుశా ఎవరైనా పుణ్యాత్ములు ఆ ఉంగరాన్ని తెచ్చి పోలీసులకు అప్పగించి ఉంటారేమో అన్న అవివేకపు ఆశ న న్నలా ప్రేరేపించింది.

ఆరోజు మధ్యాహ్నం ఓ పోలీసు మా ఇంటికి వచ్చాడు. అతన్ని చూడగానే నాకు ఉంగరం దొరికినంత సంబరం కలిగింది. నా సొమ్ము నా కివ్వడానికి తటపటాయిస్తుంటే, ఏదైనా బహుమతి ఆశిస్తున్నాడేమో అని అతని కివ్వాలని ఓ ఐదు రూపాయల నోటు జేబులోంచి బయటికి తీశాను.

"ఈ ఉంగరం నా వద్ద కెలా వచ్చిందో మీకు తెలుసా?" పోలీసు నన్ను ప్రశ్నించాడు.

"అయ్యో దొరికిపొయ్యాను!" అనుకోకుండా నా నోట్లో నుంచి మాటలు ఊడిపడ్డాయి. రెండుచేతుల్తో తల పట్టుకొని గబాలున కూలబడ్డాను. కళ్లు తెరచి చూసేటప్పటికి నా చేతులకు బేడీలు! నా జేబులోని డైరీని పోలీసులు తీసి టేబుల్‌మీద పెట్టారు. అది నన్ను వెక్కిరిస్తున్నట్లనిపించింది. నా తెలివి తక్కువతనం వల్ల ఆరునెలల జైలు శిక్ష అనుభవించి, పన్నెండు కొరడా దెబ్బలు తిని, చావుతప్పి కన్ను లొట్ట పోయినట్లయి బతుకు జీవుడా అంటూ బయట పడ్డాను. ఈ వృత్తిలో ఇంకా కొనసాగితే, నాకు నాలుగోతరం వాడైన ఇక్కంట కురుప్‌గారికి తీరని అవమానం కలిగించిన పాపిని అవుతాను. దొంగతనం మంచిది కాదని అందరూ అంటారు. వంశపారంపర్యంగా సంక్రమించిన వృత్తిని మానేస్తాను. ఇంతవరకు చేసిన పాపాలనుంచి విముక్తి పొందడానికి, మళ్లీ అలాంటి పాప వాసన సోకకుండా ఉండటానికి కాశీ వెళ్లి, గంగాస్నానం చేసి విశ్వేశ్వరుణ్ణి దర్శించుకుంటాను. చాలా ఏళ్ల క్రితం నాన్నమ్మ సాయంకాలం పాడే ఓ శ్లోకం జ్ఞప్తికొచ్చింది. !

"శృతి స్మృతిభ్యాం విహితావ్రతాదయ:
పునన్నిపాపం న లునన్తి వాసనామ్
అనంతసేవా తు నికృన్నతి ద్వయీం
ఇతి ప్రభో! త్వత్పురుషా న భాషిరే॥"

